సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం 8 ఏప్రిల్ 2024
పేజీలు : 9

# కారు దిగిన పీర్జాదిగూడ కార్పొరేటర్లు


7లో

- హస్తం గూటికి పీఎంసీ డిప్యూటీ మేయర్, పార్టీ అధ్యక్షుడు సహా పలువురు
- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ః

### ఇఫ్తార్ విందుతో
# ఆత్మీయ అనుబంధం

**ఎంపీ రంజిత్ రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్06):పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య ఆత్మీయ అనుబంధాలను పెంపొందిస్తాయని అన్నారు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ, పహాడీ షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎంపీ రంజిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు.ఈ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయం అన్నారు.అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, జల్ పల్లి ఎంఐఎం ఇన్చార్జి అహ్మద్ సాది,మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, రిప్రజెంటీవ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, ఇక్బాల్ బిన్ ఖలీఫా,అహ్మద్ కసాది, కొండల్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంఐఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మునిగిపోయె నావ

- ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేసీఆర్, కేటీఆర్ జైలు కెళ్లడం ఖాయం
- మేడ్చల్ జిల్లాలో బి.ఆర్.ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులతో
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్,07): సామాన్యులకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా నుంచి పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు ఆదివారం మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఇందులో, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రధినిధులున్నారు. వీరిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... బీఅర్ఎస్ పార్టీ మునిగిపోయె నావ లాంటిదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కేసీఆర్, కేటీఅర్ జైలు కెల్లడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామనీ, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హమీ ఈ సందర్భంగా సీ.ఎం.రేవంత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు. మిగతా 2లో

# నార్సింగి మున్సిపాలిటీలో భారీగా అక్రమ నీటి దందా

- అధికారుల సహకారంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం
- వాల్టా చట్టానికి తూట్లు పొడిచి అక్రమ నీటి వ్యాపారం
- అరకొర చర్యలతో అధికారులు సరిపెడుతుండటంతో రెచ్చిపోతున్న నీటి వ్యాపారులు
- రోజు సుమారు 200 ట్యాంకర్ల నీటి సరఫరా
- లక్షల్లో ఆదాయాన్ని సమకూర్చుకుంటున్న అక్రమార్కులు
- మామూళ్ల మత్తులో అధికారులు, ప్రజాప్రతినిధులు
- నీటి కొరత రాకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు


నీటిని నింపుతున్న దృశ్యం

గండిపేట్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 07) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది.. పట్టించుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు అలసత్వం వహించడం.. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం.. వెరసి అక్రమ నీటివ్యాపారులకు ఆసరాగా మారింది. ఇంకెముంది స్థానికంగా నీటిని ఇష్టం వచ్చినట్టుగా తోడి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం చేపట్టాల్సింది పోయి నీటిని అడ్డగోలుగా తోడేస్తూ నీటికొరతకు దారి తీసేలా అక్రమార్కులు చూస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకున్నా తిరిగి నీటి వ్యాపారం కొనసాగిస్తున్నారంటే వారికి ఎంత తెంపరితనం ఉందో ఇట్టే అర్థమవుతుందని స్థానికులు తెలుపుతున్నారు. మిగతా 2లో

### బీజేఎంసీ సూపర్మార్కెట్లో
# భారీ అగ్నిప్రమాదం




గండిపేట్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 07) : నిర్మాణదశలో ఉన్న ఓ సూపర్మార్కెట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవేకు ఆనుకొని ఉన్న నూతనంగా ఏర్పాటు చేస్తున్న రత్నదీప్ సెలెక్ట్ సూపర్ మార్కెట్లో ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మరమ్మతులు చేపడుతున్న క్రమంలో మంటలు చెలరేగినట్లు తెలిపారు. దీంతో సిబ్బంది బయటకు పరుగులు తీశారు. దట్టమైన పొగ అలుముకోవడంతో స్థానికంగా ప్రజలు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఫైరింజన్ల సహాయంతో మంటలను ఆర్పి వేశారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నర్రాగిరి ఆద్వర్యంలో శంషాబాద్ సీపీఐలో భారీ చేరికలు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07) : వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు శంషాబాద్ మండల సీపీఐ కార్యదర్శి నర్రా గిరి ఆద్వర్యంలో సీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా సీపీఐ జిల్లా సభ్యులు యాదగిరి మండల కార్యదర్శి నర్రాగిరి మాట్లాడుతు... నిరంతరం ప్రజల పక్షాన పోరాడే సీపీఐ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. కార్మికులకు కష్ట జీవులకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి పోరాడేది కమ్యునిస్టులేన్నారు. సీపీఐ అనుబంద సంఘాలో వివిద గ్రామాలో చేరడానికి ఎందరో సిద్దంగా వున్నారన్నారు. దేశంలో బీజేపీ,కాంగ్రేస్ విధానాలకు విసుకున్న ప్రజలు ఇప్పుడు వామపక్షాలవైపు చూస్తున్నారన్నారు.

## మణికొండలో కొండా సంగీత రెడ్డి ప్రచారం





మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ః లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని అల్కాపురి కాలనీలోని జెజెపి పార్టీకి మద్దతుగా చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మద్దతుగా ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నార్సింగి లాంటి కాలనీలలో పారిశుద్ధ, దొమలు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం నరేంద్రమోది హయాంలో పట్టణాల అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు అనిత, వినోద్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గుర్రం గూడ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 07): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడా లో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ లో 7వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, ఆరో డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్ లా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జక్కిటి జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు జెక్కిడి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండా హేమంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గురిగే జంగయ్య, ప్రవీణ్ చారి, కొండల్ గౌడ్, రావుల శివ మారుతి రెడ్డి, గొరిగే సతీష్, బిజెపి కార్యకర్తలు బీజేవైఎం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ....శ్యాంప్రసాద్ జీ అంత్యోదయ ఆలంభన స్పూర్తితో.. దీన్ దయల్ జి ఏకాత్మ మానవాదంకలిగిన భారతీయ జనతా పార్టీ అన్నారు. అటల్ జి అద్వానీ జీల ద్వయంతో విస్తృతమైన పార్టీ విస్తరణ అయిందన్నారు. తిరిగి లేని మోడీజీ నాయకత్వం ఎదురులేని అమిత్ షా జి చాణిక్యం బెదురు లేని నడ్డాజీ సారథ్యం... భారతదేశంలో కమలం వికసించిందని తెలిపారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా సామాన్యుడిదే సింహాసనం, తెలంగాణలో ప్రత్నామ్యాయ అధికార మార్చే లక్ష్యంగా తప్పించే ప్రతి ఒక్కరికి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి బూతులలో బూత్ అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేయడం ఆనందకరమని అన్నారు.

# బీఅర్ఎస్ మునిగిపోయె నావ









***మొదటిపేజీ తరువాయి...*** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో, ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 12 మంది కార్పొరేటర్లు, ఫీర్జాదిగూడ నగర బీఅర్ఎస్ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, అలాగే, బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి ఐదుగురు కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, భూక్య సుమన్, సీసా వెంకటేష్ గౌడ్, మోదుగు శేఖర్ రెడ్డి లున్నారు. అలాగే, కీసర మండల ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ, చౌదరిగూడ మాజీ సర్పంచ్ బైరి రాములు గౌడ్ , ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, అదేవిధంగా, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, ఇద్దరు కో – ఆప్షన్ సభ్యులు న్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో భారీగా అక్రమ నీటి దందా

***మొదటిపేజీ తరువాయి...*** వాటర్ ల్యాండ్ ట్రీస్ యాక్ట్‌గా తీసుకువచ్చిన వాల్టా చటంను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. భూగర్భ జలాలను పొందడానికి బోర్ వేయాలన్నా తప్పనిసరిగా జల వనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. టెక్నికల్ అధికారి సర్వే చేసి ఆ ప్రాంతంలో నీరు పడుతుందని ధృవీకరిస్తేనే బోరు వేసుకోవడానికి అనుమతినిస్తారు. ఒకవేళ బావిలో నీరు పడకపోతే ఆ బావిని పూర్తిగా పూడ్చివేయాల్సి ఉంటుంది. ఇంత పకడ్బందీగా రూపొందించి ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఈ చట్టాన్ని తీసుకువస్తే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ చట్టానికి తూట్లు పొడుతున్నారు. ప్రధానంగా నార్సింగి మున్సిపాలిటీలో లెక్కలేనన్ని అపార్టుమెంట్లు, వందల సంఖ్యలో హాస్టళ్లు ఉన్నాయి. వీటికి నీటిని సరఫరా చేసేందుకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు నీటి సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. లక్షల్లో ఆదాయం ఉండటంతో వ్యాపారాన్ని ఆపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా రెచ్చిపోయి వ్యాపారాలు సాగిస్తున్నారు. అక్రమ నీటి వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు లొంగిపోయి నీటి దందాను ప్రోత్సహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటివలే వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారుల బోర్లను తొలగించి కూల్చివేశారు. అయితే తిరిగి అధికారుల కళ్లుగప్పి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, కొందరు అధికారులు ఇచ్చిన చనువుతోనే ఇంత బరితెగించి వ్యాపారాన్ని సాగిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. నీటిని ఇలాగే తోడేస్తే భవిష్యత్తులో నీటి వనరులు తగ్గి నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసలే పక్క రాష్ట్ర రాజధాని బెంగుళూరులో నీటి కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. అక్కడి పరిస్థితులు చూసి ఇక్కడ నీటి వినియోగం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నీటి వ్యాపారాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాల్టా చట్టానికి తూట్లు...!

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకువచ్చిన వాల్టా చట్టం స్థానికంగా అమలులో లేనట్లుగానే కనిపిస్తుంది. రెవెన్యూ అధికారులు అరకొర చర్యలతో సరిపెడుతుండటంతో అక్రమ నీటి వ్యాపారులు సైతం నీటిని ఇష్టం వచ్చినట్లుగా తవ్వుతున్నారు. వారు ఇచ్చేమామూళ్లకు లొంగిపోయి నీటి వ్యాపారాన్ని సాగించేందుకు సహకరిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వట్టినాగులపల్లి, ఖానాపూర్‌లలో పరిస్థితులు ఇలాగే ఉంటే నీటి కొరతతో స్థానికంగా కరువు వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం నీటిని అక్రమంగా బోర్లు వేసి తవ్వడానికి లేదు. అనుమతులు తీసుకొని మాత్రమే బోర్లు వేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడెక్కడ అనుమతులు తీసుకున్న దాఖలాలు లేవని స్థానికంగా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది. నీటి కరువు వస్తే మాత్రం అధికారులే బాధ్యత వహించాలని స్థానిక ప్రజలు గట్టిగానే చెబుతున్నారు.

ఒక్కొక్కరు 200 ట్యాంకర్ల సరఫరా...

స్థానికంగా నీటి సరఫరా తీవ్ర స్థాయిలో కొనసాగుతుంది. ఒక్కో అక్రమ నీటి వ్యాపారి సుమారు 200 ట్యాంకర్లను సరఫరా చేస్తారని అంచనా. స్థానికంగా అక్రమంగా సుమారు 20 మంది అక్రమార్కులు అక్రమంగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అంటే ఎంత నీటిని అక్రమంగా తోడేస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కొందరు అక్రమ వ్యాపారులు తెలివిగా వ్యవసాయ భూములను లీజుకు తీసుకొని బోర్లు వేసి అక్కడి నుంచే నీటి వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మౌనం వీడకపోవడం ఆశ్చరానికి గురి చేస్తుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి అక్రమ నీటి వ్యాపారానికి స్వస్తి పలుకాలని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమ నీటి వ్యాపారాన్ని అధికారులు అరికట్టాలి

**– బీఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి విష్ణువర్ధన్**



వట్టినాగులపల్లిలో అక్రమంగా కొనసాగుతున్న అక్రమ నీటి వ్యాపారాన్ని అధికారులు అరికట్టాలి. స్థానికంగా అక్రమ నీటి దందాతో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటిపోతున్నాయి. దీంతో భవిష్యత్తు తరాలకు నీటి వనరులు కరువవుతాయి. రెవెన్యూ విభాగం అధికారులు అరకొర చర్యలతో సరిపెట్టకుండా చట్టప్రకారం చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలి.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్07):జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సమక్షంలో ఆదివారం ఉదయం బి.నాగభూషణం, అనిల్ పవార్,పాండే రాథోడ్, విటల్ నాయక్, నానో నాయక్, మహేష్,ఆనంద్ నాయక్, మోతిలాల్ నాయక్, వినోద్ నాయక్, భాస్కర్, పాండు నాయక్,వెంకటేష్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

# ప్రజల కొరకే మా వైయస్ రెడ్డి ట్రస్ట్

## • దాహార్తిని తీర్చేందుకే చలివేంద్ర ఏర్పాటు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 07):మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ గ్రామంలో ఔషపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కావేరి మచ్చందర్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్ రెడ్డి ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి గారితో కలిసి ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే మా ట్రస్టు ద్వారా ప్రతి ఏటా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలియజేశారు.మా ట్రస్టు ద్వారా అనేక సేవలు అందిస్తున్నామని ప్రజల కొరకే మా ట్రస్టు పనిచేస్తుందని మీడియా ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి నాయక్, నాయకులు సదానంద రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, రఘురాం రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చీమల భాను యాదవ్,గడీల వెంకటేష్ ,కాసుల వెంకటేష్ గౌడ్, సాయిలు, కార్తీక్ చిలకమర్రి మహేష్, చిలకమర్రి రాము, గుమ్మడి ప్రవీణ్, ప్రవీణ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, వై.ఎస్.రెడ్డి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చుడానికి చలివేంద్రాల ఏర్పాటు

## పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 07):వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో ప్రజల దాహార్తి తీర్చుడానికి విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సంస్కృతి టౌన్ షిప్ రోడ్డు లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం చైర్మన్ కొండల్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయని, బయటకు వెళ్ళే సమయంలో ప్రతి ఒక్కరు వేసవి జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజా కూడలిల వద్ద సంస్థలు, యువజన సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్, నానావత్ జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అశోక్, అల్వాల వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి శివాజి, నల్లవెల్లి మురళి, ఉసికె రాఘవేందర్, లక్ష్మణ్ యాదవ్, తిలక్ నాయక్, మహేందర్ నాయక్, కొమ్ముల ప్రశాంత్, బాలగోని శ్రీధర్ గౌడ్, లోకేష్ రెడ్డి, ప్రణత్ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## • ఎన్నికల నిర్వహణ అధికారి దుద్యాల శ్రీనివాస్ ముదిరాజ్



నూతన కమిటీ సభ్యులు

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 07):

తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ గా కరంతోట్ రాఘవన్ నాయక్, అధ్యక్షులుగా జి.కృష్ణ, కార్యదర్శిగా దుద్యాల గోపాలకృష్ణ ముదిరాజ్, కోశాధికారిగా దోమ రవి ముదిరాజ్. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సహాయ కార్యదర్శి డి.సుధీర్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల్ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మోట శ్రీనివాస్, కార్యదర్శి కుర్వ శ్రీవారి అభినందించారు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు జెఎల్, టిజిటి, పిజిటి సాధించిన విజయ్ కుమార్ ను జిఐఎస్ లో అత్యధిక మార్కులతో పాటు గోల్డ్ మెడల్ సాధించిన ప్రణయ్ కుమార్ ను జెఈఈలో అత్యధిక మార్కులు సాధించిన ప్రణయ్ తేజను ఘనంగా సన్మానించారు. తైక్వాండో కార్యక్రమాలకు ఆర్థిక సహకారం ఎఆర్ శ్రీనివాస్ అందజేస్తారని అతని తండ్రి ఎల్.చందర్ నాయక్ తెలిపారు.

# బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ఃకుల్కచర్ల మండలం పరిధిలోని చాపలగూడెం గ్రామంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు విశ్వేశ్వర్ రెడ్డి సోదరి మిరారెడ్డి, పిన్ని కల్పనా రెడ్డి, బిజెపి మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. కేంద్రంలో బిజెపి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బిజారం రాంచంద్రయ్య, కుమ్మరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి : నీలిమజి




ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 07):ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏయూ సిఈఓ నీలిమ అన్నారు. మండలంలోని చౌదరిగూడ గ్రామం జోడిమెట్లలో గల నీలిమ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆరోగ్యం పట్ల అజాగ్రత్త కారణంగా ఎన్నో రోగాల బారిన పడాల్సి వస్తుందని, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నీలిమ ఆసుపత్రిలో తక్కువ ధరలో మంచి వైద్యం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సీఈవో నీలిమ, ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చెన్నకేశ మల్లేష, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా షబ్-ఏ-ఖదర్



ఉపవాస దీక్షలు చేపట్టిన చిన్నారులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 7): కొడంగల్ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారం రాత్రి షబ్-ఏ-ఖదర్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో 26వ రోజున షబ్-ఏ-ఖదర్ నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా రాత్రంతా జాగారం చేసి మస్జీద్‌లలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. షబ్-ఏ-ఖదర్ రోజు రాత్రి కోరుకున్న వరాలు ఆ అల్లా ప్రసాదిస్తాడని ముస్లిం సోదరులు విశ్వసిస్తారు. అనంతరం రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేపట్టిన 12 మంది చిన్నారులను స్థానిక మక్కా మస్జీద్‌లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం...

## • మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ఃబిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధి లోని కామునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి అతని ఆరోగ్యం పరిస్థితినీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు కొత్త బలిజ రాజు, కాముని పల్లి మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వైఖరి నచ్చక బిజెపిలో చేరిక

## • బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజు నాయక్

ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ః మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వైఖరితోనే బిజెపి పార్టీలో చేరుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మోదీ పాలన అన్ని వర్గాలకు అనుకూలం గా ఉందని అందుకే బిజెపి పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి పార్టీ అంటే తనకు ఇష్టం అని అన్నారు. సీసీ రోడ్డు వంటి పనులు చేసిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులకు గురి అయినట్లు తెలిపారు. వీరితోపాటు మాజీ ఎంపీపీ ఉమా పార్వతి,స్టేషన్ ధారూర్ మాజీ సర్పంచ్ రేణుక శీను, నాగ సముందర్ మాజీ సర్పంచ్ కుమారుడు అనిల్ కుమార్,రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ చంద్రకళ రామచంద్రయ్య, మాజీ సర్పంచులు నాయకులు,కార్యకర్తలు చేరారు.

## ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి సహకారంతో.. ముస్లీం, మైనార్టీలకు ఇఫ్తార్ పండ్లు పంపిణీ

### ఇర్విన్, బ్రాహ్మణపల్లి, కాశగూడెంలలో కర్జూరా, పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07): పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకొని కాంగ్రెస్‌నేత, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఇర్విన్, బ్రాహ్మణపల్లి, కాశగూడం గ్రామాలలో ఆదివారం కర్జూరా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ముస్లీం, మైనార్టీలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి కర్జూరా, ఇతర పండ్లతో కూడిన కిట్లను అందజేశారు. అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, నాయకులను ఆయా గ్రామాల ముస్లీం, మైనార్టీలు శాలువాలతో సత్కరించారు. అదే విధంగా తమకు ఇఫ్తార్ పండ్ల కిట్లను సమకూర్చిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఇర్విన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ పగడాల వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామకమిటి గౌరవాధ్యక్షులు బొడ్డు యాదయ్య , యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు సమీర్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు శంకర్, బావండ్లపల్లి కోటయ్య, కొప్పు శ్రీనివాస్, బద్ది సైదులు, జవాజీ యాదగిరి, జవాజీ అశోక్, బొలమోని శ్రీకాంత్, కొప్పుల రాజు, కొప్పుల వంశీ, కొప్పుల శివ , మోహన్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలఅధ్యక్షులు సయ్యద్ మీర్, ముస్లీం, మైనార్టీ నాయకులు అఫ్జల్, ముస్తఫా, జాఫర్, సలీం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి, కాశగూడం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో కాశగూడం తాజా మాజీ సర్పంచ్, నాయకులు మదార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## లిక్కి కృష్ణారెడ్డి, రిపోర్టర్ మహేష్ కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపిన సబితా రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 07): సివిఆర్ న్యూస్ రిపోర్టర్ మహేష్ తండ్రి శ్రీరాముల సోమయ్య చనిపోయిన విషయం తెలుసుకొని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి విచ్చేసి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి నేను ఉన్నాను అంటూ మనోధైర్యాన్ని ఇస్తూ భరోసా కల్పించారు. అదేవిధంగా బడంగ్పేట్ కార్పొరేషన్ 22 డివిజన్ కార్పొరేటర్ లిక్కి కృష్ణారెడ్డి తండ్రి లిక్కి వెంకటరెడ్డి మరణ వార్త విని వారు మృతి దేహాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాకు మనోధైర్యాన్ని కల్పించిన స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి తమ కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సివిఆర్ న్యూస్ రిపోర్టర్ మహేష్, స్థానిక కార్పొరేటర్ లిక్కి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్,మీర్పేట కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, ఎస్ అర్జున్,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి,బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి,వెంకటరెడ్డి, జి. లక్ష్మణ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశప్రజల్లో భద్రతా భావాన్ని పెంచేందుకే కాంగ్రెస్ 5 గ్యారెంటీలు

### - లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయంతో కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం

### - కాంగ్రెస్ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07): తుక్కుగూడ వేదికగా ఈనెల 6న నిర్వహించిన బహిరంగసభలో ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రకటించిన 5 గ్యారెంటీలు దేశప్రజల్లో భద్రతాభావాన్ని పెంచాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం , తెలంగాణలో గత పదేండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించి ఏకపక్ష విధానాలు అవలంభించడం మూలంగా అన్నివర్గాల ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నేతలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమన్యాయం, రైతున్యాయం, కార్మిక న్యాయం, యువ న్యాయం, మహిళా న్యాయం తదితరాలను కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 గ్యారంటీలతో పంక్షేమ, అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలుచేయడం జరుగుతుందని వివరించారు. నియంత విధానాలతో వేదనకు గురిచేసిన బిజెపి, బిఆర్ఎస్‌లకు ఈ ఎన్నికల్లో ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ అభ్యర్థులకే ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, చందోజీ, బీక్యనాయక్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురు స్వామి కోట్ల వీరస్వామి మృతి పట్ల సంతాపం

### ఘన నివాళులు అర్పించిన అందేలా



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్06):మహేశ్వరం నియోజకవర్గ మామిడిపల్లి గ్రామంలో గురుస్వామి కోట్ల వీరస్వామి మృతికి సంతాపం తెలిపారు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్.ఆయన కుమారుడు,బిజెపి సీనియర్ నాయకులు కోట్ల రంగనాథ్ ను పరామర్శించారు.వీరస్వామి పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు అందేలా.ఈ సందర్భంగా మాట్లాడుతూ. గురు స్వామిగా ఎంతోమంది అయ్యప్ప భక్తులకు సుపరిచితమైన వీరస్వామి మృతి హిందూ సమాజానికి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు శ్రీరాములు.నివాళులు అర్పించిన వారిలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ పేరేమోని నరేష్ యాదవ్, విజేందర్ రెడ్డి, పద్మరావు,ఎండి నయీామ్, లొద్దిల కృష్ణ, గణేష్ గౌడ్, ఆదిల్ల రమేష్,అంబోజీ నరేష్, యాతం నరేందర్ సహా బిజెపి, బిజెవైఎం నాయకులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందు ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయి

### జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 07): ఇఫ్తార్ విందు ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని కందుకూరు మండల కేంద్రంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి సులేమాన్ ( అహ్మద్ జానీ), హారిజోన్ వాలీ ఇన్ఫ్రా సీఎండి ఎండి.అసీఫ్ జానీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నాయకులు , ముస్లీం సోదరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ప్రేమ అనురాగాలకు అతీతంగా సోదర భావంతో కలిసిమెలసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ప్లంబర్ యూనియన్ దినదిన ప్రవర్ధమానం కావాలి

### భారత రాష్ట్ర సమితి మీర్పేట్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 07): ప్లంబర్ యూనియన్ దినదిన ప్రవర్ధమానం కావాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మీర్పేట్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు బాలాపూర్ మండల ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ నరేందర్ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు మీర్పేట్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస నాయక్ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తో కలిసి బాలాపూర్ చౌరస్తాలో ప్లంబర్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ యువజన అధ్యక్షులు నాగరాజు ప్లంబర్ యూనియన్ ప్రెసిడెంట్ నరేందర్ అతనితో పాటు కార్యవర్గ సభ్యులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ పుట్టిందే భారతీయుల కోసం

● కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదు.
● చేవెళ్ల ఎంపీగా గెలిచేది నేనే ● ప్రజా ఆశీర్వాద యాత్రలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

దారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 7): బిజెపి పార్టీ పుట్టింది భారతదేశాన్ని,భారత జాతిని రక్షించడం కోసమేనని అన్నారు.అటు రాష్ట్రంలో ఇటు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని మాజీ ఎంపీ బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ఆదివారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ధారూర్ మండల కేంద్రంతో ఏర్పాటు మండల పరిధిలోని మున్నూర్ సోమారం,గడ్డమీది గంగారం,నాగారం,మోమిన్ కలాన్ గ్రామాల్లో కొనసాగిన బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పేరుతో ప్రజలను చెంప దెబ్బలు కొట్టేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండు పైసలు కూడా మాఫీ చేయలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు.నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులను మోసం చేశారన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేద వృద్ధులు ఎదురు వచ్చి పెన్షన్ పెంచలేదని వాపోతున్నారని ఆయన తెలిపారు. అటు కరెంటు ఇటు నీళ్లు సమస్య రోజురోజుకూ పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. తిరిగి బిజెపి పార్టీని అధికారంలోకి వస్తుందని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు. రామ మందిరం నిర్మించడంతో ప్రజలలో నమ్మకం ఏర్పడిందని ఆయన అన్నారు. 500 ఏళ్ల రామ మందిర నిర్మాణ కళ నెరవేరడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గ్రామాల్లోని బిజెపి శ్రేణులతో పాటు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు మాధవ రెడ్డి,పాండు గౌడ్, నరోత్తం రెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీలో చేరిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ తన అనుచరులు,మాజీ సర్పంచులు బిజెపి పార్టీలో చేరారు.కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల నందు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పరమేష్ మాజీ సర్పంచ్లు తో కలిసి పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పనులు ఇవ్వలేదని సిసి రోడ్లు ఇతర పనులు చేసిన బిల్లులు రాకపోవడంతో చాలా ఇబ్బందులకు గురయ్యానని అన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీపీ ఉమా పార్వతి,స్టేషన్ ధారూర్ మాజీ సర్పంచ్ రేణుక శీను,నాగ సముందర్ మాజీ సర్పంచ్ కుమారుడు అనిల్ కుమార్,రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ చంద్రకళ రామచంద్రయ్య, మాజీ సర్పంచులు నాయకులు,కార్యకర్తలు చేరారు.

నేడు కాంగ్రెస్ పార్టీ పరిగి నియోజకవర్గ

# బూత్ స్థాయి సమావేశం

● పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి



వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07): పరిగి పట్టణంలోని ఎబీ ఎస్ ప్లాజా పంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ పరిగి నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్. టి. రాం మ్మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి హాజరుతున్నరని తెలిపారు. పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొమాలని కోరారు.

## కండక్టర్‌పై చేయి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు

వివరాలు వెల్లడించిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07): మద్యం మత్తులో ఉన్న ప్రయాణికుడు కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడమే కాక నాన్న బూతు మాటలు తిట్టి కండక్టర్ పై చేయి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. సంఘటనకు సంబంధించి ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ మండల కేంద్రానికి చెందిన పోతారి శ్రీశైలం తండ్రి రాములు ఆదివారం మధ్యాహ్నం అందాజా మూడు గంటల సమయంలో వికారాబాద్ బస్ డిపోకు చెందిన బస్ నెంబర్ ఏపీ 29 జెడ్ 3919 గల్లా ఆర్టీసీ బస్ వికారాబాద్ నుంచి తాండూర్ వైపుకు వెళుతున్న సమయంలో మార్గమధ్యం లో బస్ ఎక్కిన పోటరి శ్రీశైలం ను బస్ టికెట్ తీసుకోమని కండక్టర్ వెళ్లి అడగగా నేను తీసుకొనురా అని నానా బూతులు తిట్టి మద్యం మత్తులో ఉన్న శ్రీశైలం అతడితో ఆగకుండా కండక్టర్ ఎంత సర్ది చెప్పిన వినకుండా కండక్టర్ పై దాడి చేశాడు. బస్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై బస్ కండక్టర్ ఫిర్యాదు చేయడంతో ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# బీఆర్ఎస్‌కు వడ్ల నందు రాజీనామా...

● త్వరలో బీజేపీలో చేరనున్న వడ్ల నందు ● మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వైఖరి నచ్చకే పార్టీ వీడుతునన్న నందు



వికారాబాద్,మేజర్ న్యూస్(ఏప్రిల్ 07): బీఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకుడు వడ్ల నందు ఆదివారం రాజీనామా చేశారు.బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వనికి,పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు.త్వరలో వడ్ల నందు భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరనున్నారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అనుసరిస్తున్న వైఖరి నచ్చక తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు.అదే విధంగా ఉద్యమకారులకు,తనకు పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా అహంకార పోకడలు పోతున్న కారణంగా తాను ఆయన వైఖరి నచ్చక పార్టీకి రాజీనామా చేస్తునట్లు లేఖలో పేర్కొన్నారు. బలమైన నాయకుడు వడ్ల నందు బీఆర్ఎస్ పార్టీని వీడటం బీఆర్ఎస్ పార్టీకి నష్టమేనని చెప్పవచ్చు.వడ్ల నందు అతి తక్కువ కాలంలోనే వికారాబాద్ నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఎదిగారు.వడ్ల నందు తన ఫౌండేషన్ ద్వారా నియోజకర్గంలో చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వడ్ల నందు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరనుండటంతో బీజేపీకి బలమేనని చెప్పవచ్చు.

# రైలు కింద పడి వ్యక్తి మృతి

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్07):
రైలు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందినసంఘటన వికారాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది.రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణం రామయ్యగూడ గ్రామానికి చెందిన మగ్గ మనోహర్ (24) పశువుల మేపుతూ జీవనం సాగిస్తుండే వాడు. ఈమధ్యనే పశువులు మేపడం మానేసి కూలీ పనులకు వెళుతున్నాడు.మద్యం తాగడానికి బానిసైన మనోహర్ శనివారం రాత్రి ఇంట్లో గొడవ పడి బయటకు వెళ్లాడు. ఉదయం 7 గంటల ప్రాంతంలో రామయ్యగూడ రైల్వే పట్టాలపై మనోహర్ రైలు కింద పడి చనిపోయినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందగా వెళ్లి చూసే సరికి మనోహర్‌ను గుర్తించారు.

అయితే రాత్రి గుర్తు తెలియని రైలు కింద పడి మనోహర్ ఆత్మహత్య చేసుకుని ఉంటారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వికారాబాద్ మార్చురికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# ఘనంగా కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి జన్మదిన వేడుకలు

● ప్రజా సమస్యల పరిష్కారంగా పనిచేస్తా..

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని డివిజన్ లోగల పలు కాలనీ సంఘాలు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి హాజరై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనంతరెడ్డి మాట్లాడుతూ... తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటు పడుతానని అన్నారు. నా వెన్నంటే ఉండి, అభివృద్ధి కి తోడ్పాటును అందించిన కాలనీ వాసులకి, అభిమానులకి ఎల్లపుడు ఋణపడి ఉంటానని పేర్కొన్నారు.



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ జక్క

## తాండూరులో ధూమ్ ధాంగా ఇఫ్తార్ విందు

● ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న విఠల్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07):
తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదివారం నాడు తాండూరు టౌన్ ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా ఆయన అధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు పట్టణ సమీపంలోని చెన్ గేష్ పూర్ రోడ్ మార్గంలో గల క్లాసిక్ గార్డెన్ లో ఈ ఇఫ్తార్ విందు ను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు తాండూరు టౌన్‌తో పాటు ఈ సెగ్మెట్‌లోనీ వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పలువురు హాజరైనారు. ఈ ఇఫ్తార్ విందు కు చేవెళ్ల పార్లమెంట్ నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు విఠల్ రెడ్డి, రాజు గౌడ్, నర్సింహులు, నర్సి రెడ్డి, శ్రీనివాస్ చారి , కోకట్ ముస్తప్ప, తో పాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలి

● చౌడపూర్ బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య
● క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్ ను ప్రారంభిస్తున్న మండల అధ్యక్షుడు బందయ్య.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07):గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు క్రీడల్లో రాణించాలని చౌడపూర్ బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య అన్నారు. ఆదివారం చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు 5వేల రూపాయలు క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కొత్తపల్లి బూత్ అధ్యక్షులు అశోక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాసయ్య, యువర్ మోర్చా అధ్యక్షుడు శరత్, బిజెపి యువ నాయకులు విష్ణు, రాజు, కొత్తపల్లి క్రీడాకారులు వెంకటేశ్, శ్రీశైలం, రవి, హనుమంతు, నాని, భరత్ వెంకటేష్, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం
8 ఏప్రిల్ 2024

# ప్రజాఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి

-నేడు చేవెళ్ల నియోజకవర్గానికి ప్రజాఆశీర్వాద యాత్ర -కాంగ్రెస్ ఆరు గ్యారంటిలకు దిక్కే లేదు....
-మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి -బీజేపీ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 7) : ప్రజాఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేపట్టిన ప్రజాఆశీర్వాద యాత్ర నేడు చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబుపేట్ మండలానికి చేరుకుంటుందని తెలిపారు. నవాబుపేట్ మండలంలోని పూలపల్లి, నారేగూడ, గంగ్యాడ, ఎల్లాకొండ, మైతాప్‌ఖాన్‌గూడ గ్రామాల్లో ప్రజాఆశీర్వాద యాత్ర కొనసాగుతుందన్నారు. అదేవిధంగా నేడు మొయినాబాద్ మండలంలోని జేపీఎల్ కన్వెక్షన్‌లో పార్లమెంట్‌పరిధిలోని బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏ -2 సభ్యులతో సమావేశం ఉంటుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితో పాటు చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటిలకు దిక్కే లేదు....

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారంటిలకు దిక్కే లేదని, పార్లమెంట్ ఎన్నికలకు 23 గ్యారంటిలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటి అమలు చేస్తామన్నా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మార్చిపోయిందన్నారు. డిసెంబర్ 9న రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి రూ.4వేలు ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ రేవంత్ పాలనకు తేడా లేదని విమర్శించారు. కేసీఆర్ మాదిరిగానే పార్టీలోనుంచి చేర్చుకుంటున్నారని, రాబోయే రోజుల్లో కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందన్నారు.

మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి....

మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అని, రంజిత్‌రెడ్డితో కొండాకు పోటే లేదన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల ప్రాంతం గురించి పార్లమెంట్‌లో కొట్లాడి అభివృద్ధి చేస్తారని తెలిపారు. రంజిత్‌రెడ్డి ఏ ప్రాంతం నీది.... చేవెళ్ల ఎంపీగా నిన్ను గెలిపిస్తే ఐదేళ్లు ఏం చేశావని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో కట్టిన స్టేడియంను స్వంత నిధులతో కట్టినట్లు పేరు పెట్టుకోవడం ఏమిటాని విమర్శించారు. సేవ చేసేవాడు ఐదేళ్లు ప్రజలకు ఎందుకు సేవ చేయాలేదని, ఎన్నికలు రాగానే సేవ గుర్తుకొచ్చిందా....అని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం వస్తే చేవెళ్ల ప్రాంతం గురించి కాకుండా పౌల్ట్రీలా గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ చుట్టు బిగిస్తున్న ఉచ్చు తనకు చుట్టుకోగలదనే భయంతో రంజిత్‌రెడ్డి అధికార పార్టీలో చేరారని మండిపడ్డారు. భీంభరత్‌కు ఓడిపోయిన తెలివి రాలేదని, వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నంను విమర్శించే స్థాయి నీది కాదని తెలిపారు. ఈసమావేశంలో మండల ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, నాయకులు శర్వలింగం, నాగరాజు, క్రిష్ణ,హన్మంత్, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్రీడాపోటీలు యువతలో ఐక్యత,స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి

**- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్**







నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07): యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ప్రశాంతతను, గ్రామీణ యువకుల మధ్య స్నేహ సంబంధాలు, ఐక్యతను పెంపొందిస్తాయని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌లు అన్నారు. గ్రామీణ క్రీడాకారులంతా అందివచ్చిన అవకాశాలను సద్వినీయోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదిగేలా పట్టుదలతో కృషిచేయాలని వారు కోరారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో చేగూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటుచేశారు. ఈ టోర్నమెంట్ ముగింపును పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్యెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని యువకులు తగు జాగ్రత్తలు పాటించి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఆరు క్రికెట్ జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విన్నర్ కప్పును అందుకోగా, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రన్నర్ కప్పుతో సరిపెట్టుకుంది. ముంబై ఇండియన్స్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విజేతలను, క్రీడాకారులను మాజీ ఎమ్యెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌లు అభినందించారు. అంతకుముందు టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్యెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్‌లను క్రీడాకారులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

# ప్రాణాలను బలి తీసుకున్న అక్రమ సంబంధం





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07) : మార్చ్ 27 రోజు సాయంత్ర సమయంలో సంగిగూడ గ్రామానికి చెందిన దేశపాగ శంకరయ్య తండ్రి రామయ్య 54 సంవత్సరాల వృత్తి వ్యవసాయం ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి పాల్మాకుల గ్రామానికి చెందిన గూడెపు యాదమ్మ భర్త యాదయ్య వయస్సు 40 ఎస్సీ కులానికి చెందిన మహిళతో అక్రమ సంబందం ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవల కారణంగా నిందితుడు శంకరయ్య యాదమ్మను పెద్దశాపూర్ దగ్గర నుండి తన బైకుపై ఎక్కిరంచుకుని సంగిగూడ గ్రామ శివారులో తన అదీనంలో వున్న పొలంలోకి తీసుకుపోయి అక్కడ యాదమ్మను పారతో కొట్టి చంపి దారుణంగా హత్యచేసి ఆమె మెడలోవున్న పుత్తేల తాడు తీసుకుని శవాన్ని కనిపించకుండా తప్పించుకోవాలని తన పొలంలో పైపులైను కోసం తీసిన గుంటలో పడేసి పూర్చేశాడు. మార్చ్ 28న యాదమ్మ తప్పి పోయిందని ఆమె భర్త యాదయ్య ఆర్జీఐ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును ఏప్రిల్ 05న శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కి బదిలీ చేశారు. 06నాడు పోలీసులు యాదమ్మ కేసును చేదించి నిందితున్ని శంకరయ్యను అరస్టుచేసి అతని ద్వారా శంషాబాద్ తహసీల్దార్ ఆధ్వర్యంలో మృతురాలి శవాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించి బందువులకు అప్పగించారు. నిదితుడు శంకరయ్యను రిమాండ్ నిమిత్తం రాజేంద్రనగర్ కోర్టులో హాజరు పర్చారు.

# మతసామరస్యాన్ని చాటే ఇఫ్తార్ విందులు

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్06):ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి పహాడీ షరీఫ్ లో మహమూద్ షర్ఫి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు.అల్లా దయవల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ఫర్హానా నవాజ్,మెహరాజ్ ఖాన్, మగ్దుమ్ పటేల్, దస్తగిరి పాల్గొన్నారు.

# ముగిసిన డీపీఎల్ క్రికెట్ పోటీలు



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 07): మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో డీపీఎల్ క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిసాయి, గెలుపొందిన క్రీడాకారులకు ఏనుగు జంగారెడ్డి రూ.1 లక్ష, ఎల్మటి దేవేందర్‌రెడ్డి రూ.1 లక్ష, జిట్ట రాజేందర్‌రెడ్డి రూ.50 వేలు, ఎండి సులేమాన్ రూ.50 వేలు నగదుతోపాటు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రాయల్ చాలెంజ్ దెబ్బడగూడ, రెండవ బహుమతి దెబ్బడ గూడ ఇండియన్స్, మూడవ బహుమతి దెబ్బడగూడ సూపర్ జెయిన్స్ గెలుపొందారు. గెలుపొందిన జట్లను ముఖ్య అతిథులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి, ఎంపీటీసీ ఎల్మటి లక్ష్మి, పాల్గొన్నారు. క్రీడాకారులు సహకరించిన దాతలు చెంచు గణేష్, సామల దయాకర్‌రెడ్డి, కొలన విజ్ఞేశ్వర్‌రెడ్డి, రఘుబాబు గుప్త, బండ నర్సింహ, జైపాల్ నాయక్ , ద్యారంగుల జంగయ్య, శ్రీనివాస్ గుప్త , నీలం శ్రీనివాస్, పెరుమల్ల శ్రవణ్, జాన్. క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## విఆర్‌పర్ యు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం..




మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07): మండుతున్న ఎండాకాలం భయపెడుతున్న ఎండలతో సతమతమవుతున్న ప్రజానికం కోసం బీఆర్4యు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని ఖిజ్రా కాలీ కూడాలిలో ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, కోశాధికారి దిలీప్ కక్కడ ఆధ్వర్యంలో ఏర్పాటు చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినరల్ ప్లాంట్‌లలో నీటి కొరత ఉన్నాకూడా ఇట్టి ఇబ్బంది కర పరిస్థితులలో మణికొండలో పెరుగాంచిన 9 కూడాలల్లో ఉచితంగా మంచినీరు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కారు దిగిన పీర్జాదిగూడ కార్పొరేటర్లు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్‌కి భారీ షాక్ తగిలింది. పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సహా పలువురు కార్పొరేటర్లు పార్టీ అధ్యక్షుడు దర్గాదయాకర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే మల్లారెడ్డి వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. రెండు నాలుకల ధోరణి, ఒంటెద్దు పోకడలు పార్టీని వీడనాల్సి వచ్చిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసినందున వాటికి ఆకరి తులమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పుకోచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గగిరి అభ్యర్థి పట్నం సునిత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోంటామని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు, నిరుద్యోగులు. నీరు పేద కుటుంబాల బ్యాంక్ ఖాతాలో ఏడాదికి రూ. లక్ష జమ చేస్తామని దాంతో పాటు ఉద్యోగం కల్పిస్తామని హామి ఇవ్వడం పార్టీలో చేరిన కార్పొరేటర్లు అమర్సింగ్. బచ్చారాజు, భీంరెడ్డి నవీనెడ్డి, బైటింటి శారద ఈశ్వర్రెడ్డి, బోడిగే స్వాతి కృష్ణాగౌడ్, మాద్గుల చంద్రకళ చంద్రారెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, తుంకుట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, యాసారం మహేశ్వరి మహేష్. అలువాల సరిత దేవందర్ గౌడ్, సుమలత సత్యానారాయణ, కో- అప్షన్ సభ్యులు చిలుముల జగదిశ్వర్రెడ్డి, బోడిగే రాందాస్ గౌడ్, ఇర్ఫాన్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశంరాజు యాదవ్, చెరకు మహేష్ గౌడ్, దేశగోని శ్రీనివాస్ గౌడ్, దేవ్ సింగ్, రాజరాజులు పార్టీలో చేరగా కాంగ్రెస్ నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఏనుగ జలందర్ రెడ్డి, పాంకుంట్ల ప్రభాకర్ గౌడ్, దర్గా సుధాకర్రెడ్డి, చింతల నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

● కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి



క్రీడాకారులకు కిట్టు అందిస్తున్న కుమ్మరి స్వామి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ః గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. ఆదివారం చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాకారులకు క్రికెట్ కిట్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు దృఢంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పరిగి సోషల్ మీడియా ఇన్చార్జ్ బీమ్ భాస్కర్, మండల నాయకులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

### జల్ పల్లి మైనార్టీ ప్రచార బాధ్యతలుగా: సయ్యద్ అఫ్జల్ అహ్మద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్07):లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం కు మైనారిటీ ల ప్రచార బాధ్యతలను ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గడి, బాలాపూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఆఫ్జల్ అహ్మద్ ను నియమించారు.ఈ సందర్భంగా సయ్యద్ అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గంలోని మైనార్టీలకు ఒకతాటి పై తేచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి, గెలుపునకు కృషి చేస్తానన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయాలి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ఃనేడు పరిగి పట్టణ కేంద్రంలోని ఏవీఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## పాత కక్షలనేపథ్యంలో

### దన్నారం తండాలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

● పలువురికి గాయాలు ● ఇరు వర్గాలపై కేసు నమోదు

వికారాబాద్, మేజర్ న్యూస్ ఏప్రిల్ 07): వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని దన్నారం తాండలో శనివారం రాత్రి చిన్న గొడవ మొదలై ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో పలువురికి గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స అందించారు. ఈ ఘటనకు సంబంధించి వికారాబాద్ టౌన్ సిఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం రాత్రి అందాజ 10 గంటల సమయంలో తాండాకు చెందిన , బద్రి, బాలు, అనిల్ లు ఒక ఇంటి మీద ఉన్నారు.అందులో ఒకరు ఇంటి పై నుండి పక్కన స్థలంలో మూత్రం పోయాగా, అక్కడ దగ్గరలో ఉన్న వీరేందర్ ఎందుకు అలా ఇంటి మీద నుండి పోస్తున్నారు అని అడిగినందుకు రెండు వర్గాల వారు పాత కక్షలను మనసులో పెట్టుకొని కొట్టుకోవడం జరిగింది. ఇరు వర్గాల వారికి గాయాలు అయ్యాయి.రెండు వర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని సిఐ నాగరాజు తెలిపారు.

## పాల్మాకుల్-ముచ్చింతల్ లింకు రోడ్డుని మింగేస్తున్నారు

- ఏళ్లనాటి అందుబాటులోవున్న దారి ఎలా మాయమై పోతుంది ? - కోటి49 లక్షలతో రోడ్డు నిర్మాణం కోసం శంకుస్తాపన సైతం చేయడం
-రోడ్డును పూర్తిగా నీటితో నింపి చెట్లను నరికి అడ్డుగా వేస్తున్న దుండగులు -ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదు ?
- ఈ చర్యకు పాల్పడిన వారిపై ప్రభూత్వం కఠిన చర్యలు తీసుకోవాలి -తెలంగాణ ఎస్సీస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా



శంషాబాద్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 07) : కుక్కను చంపాలంటే అది పిచ్చిదని నిరూపించాలన్న చందంగా వున్నది శంషాబాద్ మండల పరిధిలోని ల్మాకుల్ నుండి ముచ్చింతల్ పోయే అనుబంధ దారి లింకు రోడ్డు యొక్క పరొస్థితి. ఎనకటికి ఎప్పడి నుండో పాల్మాకుల్ 44వ జాతీయ రహదారి నుండి ఇనాంశేరి తాండా మీదుగా ముచ్చింతల్ గ్రామం వరకు ముడు కిలోమీటర్ల పొడవున 40 అడుగుల వెడల్పుతో వున్న ఈ రోడ్డు నేడు పూర్తిగా కనిపించకుండ మాయమైపోతోంది. ఈ దారి నిర్మాణం కోసం గతంలో ప్రభూత్వం 13-06-2015లో కోటి49 లక్షల సీఆర్ఆర్ నిధిలతో బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన శిలాఫలకం సైతం వేయడం గమనార్హాం. కానీ ఇప్పటి వరకు ఎందుకు దారి నిర్మాణానికి నోచుకోలేదో కోట్ల రూపాయల ప్రశ్నగానే మిగిలి పోయింది. ప్రస్తుతం ఈ దారి వెంబడి ఎవరూ నడువకుండ, ప్రయాణించకుండ, అడ్డంగా చెట్లను నరికివేసి, రాళ్లను అడుడగా పెట్టి, రోడ్డును పూర్తిగా నీటితో నింపి చెరువును తలపించే విధంగా తయారు చేశారు. ఈ రోడ్డు ఇంత అన్యాక్రాంతం జరుగుతున్నా... సంబందిత అధికారులకు, ముచ్చింతల్ గ్రామ ప్రజలకు నాయకులకు ఎందుకు కనిపించడంలేదో ప్రత్యేకంగా ఆలోచించాల్సిన విషయమే...! ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా మీడియా ప్రతినిధుల సమక్షంలో దారిని పూర్తిగా పరిశీలించి... జరుగుతున్న ఘోరంపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఎర్రటి ఎండలో పంటలు ఎండుతున్న ఈ రోజులో పాల్మాకుల్ నుండి ముచ్చింతల్ దారిలో పూర్తిగా నీటితో నిండిపోయి చెరువులా మారిపోయేంత నీరు ఎక్కడి నుండి వచ్చిందో అర్థం కావడంలేదన్నారు. నా చిననాటి నుండి చూస్తున్న ఎంత వర్షం వచ్చినా ఈ దారికి ఎలాంటి ఇబ్బంది లేకుండ ఎడ్ల బండ్లు, మనుషులు సాఫీగా ప్రనించేవన్నారు. ఇన్ని నీళ్లు ఎక్కడి నుండి వస్తున్నాయి దారికి అడ్డంగా రాళ్లు, చెట్లు నరికి అన్యాక్రాంత ఎవరు వేస్తున్నారో తెలియదు కానీ... ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడంలేదో తెలియదని అన్నారు. ఈ దారి గనుకు ఒకవేళ ఎవరైన అన్యాక్రాం చేస్తే మాత్రం ముచ్చింతల్ గ్రామ ప్రజలు పాల్మాకుల్ పోవాలంటే మదనపల్లి మీదుగా, లేదంటే పెద్దతూప్ర మీదుగా 9 కిలోమీటర్ల దూరంతో ప్రయాణించాల్సి వస్తుందన్నారు. ఈ రెండు గ్రామాల మధ్యవున్న రోడ్డును పూర్తిగా మింగేయాలని చూస్తున్నారు.





కుక్కను చంపాలంటే పచ్చిదని చెప్పాలన్న సామెత గుర్తొస్తుదన్నారు. ఈ దుస్తితికి కారకులైన వారిపై అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు చట్టరీత్యా కఠినమైన చర్యలు చేపట్టి ఈ దారిని కాపాడాలని అన్నారు. లేదంటే జిల్లా కలెక్టర్ పైఅధికారులకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ దుస్థితికి పాల్పడి దారిని పూర్తిగా మింగేయాలని చూస్తున్న వారు ఎవరైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## పురుగుల మందు సేవించిన మహిళా చికిత్స పొందుతూ మృతి



గంగాభాయ్ (ఫైల్ ఫోటో)

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 07)ః కడుపునొప్పి భరించలేక ఓ మహిళా గుర్తు తెలియని పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... జిన్ గుర్తి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం జిన్ గుర్తి తాండకు చెందిన గంగాబాయ్ కడుపులో నొప్పి భరించలేక ఈ నెల 1న పురుగుల మందు సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులు తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణి..



మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07)ః మణికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు సర్కిల్ పరిధిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉచితంగా లక్ష్య ఫుడ్ వేస్ వారి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ కేంద్రంని ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సి.బీరప్ప, ఎమ్.రాఘవరెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, బి.రవికాంత్‌రెడ్డి, రాజేష్, మధు, శివరాంరెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తం, ముత్యాలు, కిరణ్‌కుమార్, మహేష్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ



కీసర,మేజర్ న్యూస్:తెలంగాణ ఉద్యమ గులాబీ పార్టీకి గడ్డుకాలం నడుస్తున్నట్లే కనిపిస్తుంది. గులాబీ పార్టీలోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిదులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. నిన్నమొన్నటి వరకు కారు పార్టీలో చురుకుగా ఉన్న నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి బై బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో గులాబీ నేత మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన కార్పొరేట్ రాజకీయాలకు చెక్ పెట్టె దిశగా కాంగ్రెస్ ముఖ్య నేతలు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ వేసిన రాజకీయ మార్పు పాచికలకు నియోజకవర్గములోని మండలాల వారిగా ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారు.

**కాంగ్రెస్ గూటికి కీసర ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు కీసర మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్ తన అనుచర బృందంతో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. గత వారం క్రితం ఎంపీపీ నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. పార్టీలో చేరికపై అల్పాహారంలో భాగంగా ఎంపీపీతో చర్చించారు. చర్చలు సఫలం కావడంతో వారు కారు పార్టీకి వదులుతానని ఆరోజే హామీ ఇచ్చారు. ఈమేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్ద ఎత్తున కీసర మండల ఎంపీపీ కాంగ్రెస్ గూటికి చేరారు. మండల నిధుల కోసం ఓ మహిళ ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ ఉంది అధికార పార్టీలో ఎంత పోరాటం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో కీసర ఎంపీపీ చేరిక ఇందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాత్ర కీలకమైనదని చెపుకోవచ్చు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చౌదరిగూడ బిఆర్ఎస్ నాయకులు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 07):మండలంలోని చౌదరిగూడగ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చౌదరిగూడమాజీ సర్పంచ్ దంపతులు బైరు రమాదేవి రాములు గౌడ్, ఎంపీటీసీ పులికంటి భాస్కర్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు గుర్రాల పార్థివ రెడ్డి, నాయకులు ఎనుతుల నాగేష్, శ్రీరాములు గౌడ్ విగ్నేష్ గౌడ్ బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ మేరకు వారు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సారధ్యంలో నగరానికి వెళ్లి సీఎం సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.





# కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదు

- బీఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయింది
- ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్,బీజెపీ మధ్య పోటీ
- గెలుపు మాత్రం బీజెపీదే
- బీజె పీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వికారాబాద్ మండలంలో పర్యటించిన కొండా

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్07):అటు రాష్ట్రంలో ఇటు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని మాజీ ఎంపీ బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆదివారం ఆయన వికారాబాద్ మండలం పీలారం, రాళ్లచిట్టంపల్లి, ద్యాచారం,గొట్టిముక్ల, కామారెడ్డిగూడ, పాతూర్,సిద్ధులూరు గ్రామల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పేరుతో ప్రజలను చెంప దెబ్బలు కొట్టేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు రెండు పైసలు కూడా మాఫీ



చేయలేకపోయారని అన్నారు.నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులను మోసం చేశారన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేద వృద్ధులు ఎదురు వచ్చి పెన్షన్ పెంచలేదని వాపోతున్నట్లు చెప్పారు.అటు కరెంటు ఇటు నీళ్లు సమస్య రోజురోజుకూ పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో చిల్లిగవ్వ కూడా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వికారాబాద్ జిల్లాలో గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నారన్నారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజెపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానందరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# గూడూరు నారాయణరెడ్డికి ఎమ్మెల్యే, వివిధ పార్టీల నేతల నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు రవీందర్‌రెడ్డిల తండ్రి గూడూరు నారాయణరెడ్డి గతనెల 27న మృతిచెందారు. ఈ మేరకు ఆదివారం స్థానిక గూడూరు కేశవరెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సూధిని రాంరెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్‌బాబా, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి, కలకొండ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

- ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నాయకులను సన్మానిస్తున్న ముస్లీం సోదరులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 7) ఃమత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆదివారం ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకంగా నిలుస్తాయన్నారు. హిందు, ముస్లిం సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్‌విందులన్నారు. ఉపవాస దీక్ష ముగించిన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, నాయకులు పడాల రాములు, వెంకట్‌రెడ్డి, అత్తిల్లి రవీందర్, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

# భక్తిశ్రద్ధలతో మహమ్మదీయా మజీద్‌లో షబ్ ఏ ఖాదర్ వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఏప్రిల్ 7 : ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మహమ్మదీయ మస్జిద్, జామా మస్జిద్ లో షబ్ ఏ ఖదర్ ( జాగరణ ) వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా కొత్తకోటకు చెందిన పీర్ హజరత్ ఆబేద్ హుస్సేన్ ఖాద్రీ హాజరై షబ్ ఏ ఖదర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ముస్లిం అల్లా సన్మార్గంలో మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించిందని రంజాన్ మాసం ప్రారంభం నుండి నెలవంక దర్శనం అనంతరం ప్రతిరోజు మసీదులో 20 రకాతుల తరావీ నమాజ్ తో పాటు ప్రత్యేకంగా ప్రార్థన చేస్తారన్నారు. ఈ రంజాన్ మాసంలో చివరి 26వ రోజున షబ్ ఏ ఖదర్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం రాత్రి మసీదులో ముస్లిం సోదరులు జాగరణ చేసి ఖురాన్ పఠించిన హాఫీజ్, మౌజం ను కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ఖాద్రి శాలువలు పూల మాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదీయ మజీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, ఉపాధ్యక్షుడు ఎమ్ ఏ ఖాదర్, సెక్రటరీ మెహబూబ్ అలి, జాయింట్ సెక్రెటరీ ఎంఏ రహీం, సభ్యులు ముస్లిం పెద్దలు చాంద్ పాషా, బాబా టైలర్, జహంగీర్ బాబా, ఎంఏ పాషా ఫోటో, డాక్టర్ ముంతజీర్, జహంగీర్, డాక్టర్ ఖలీల్, అయ్యూబ్, బాబా మేస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దత్త విద్యాసంస్థలో 24వ వార్షికోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 06): తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఏ.వెంకటేశ్వర రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని శేరిగూడ శ్రీ దత్త గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 24 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఏ. వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ...ఎంతోమంది విద్యార్థులు తమకు దక్కని స్థానాన్ని తమ పిల్లల ద్వారా సాకారం చేసుకోవాలని అనుకుంటారని, ఇందుకోసం తలకు మించిన భారమైన ఇంజనీరింగ్ చదివిస్తున్నారని తెలిపారు. వారి కలలను నిజం చేసేందుకు విద్యార్థులు నిరంతరం శ్రమించాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యసనాల భారీన పడకుండా లక్ష్య సాధనపై దృష్టి సారించాలన్నారు. ఇంజనీరింగ్ నాలుగేళ్ల జీవితమే మిగతా జీవితం ఎలా ఉండాలో నిర్ణయిస్తుందని గుర్తించాలన్నారు. ప్రతిరోజూ ఒక కొత్త విషయం నేర్చుకోవాలని, సంకల్పించుకోవాలని సూచిం చారు. అనంతరం శ్రీ దత్త విద్యా సంస్థల చైర్మన్ జి. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు శ్రీ దత్త గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులకు అన్ని వసతులతో మెరుగైన విద్యను



అందిస్తుందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఎంతోమంది తమ కళాశాల విద్యార్థులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని, కార్పొరేట్ దిగ్గజాలలో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంజనీరింగ్ లో చేర్పించాము పని ఐపోయింది అని కాకుండా నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. విద్యార్థులకు అన్ని విధాల తమ కళాశాల యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. విద్యార్థులను చదువులతో పాటు సాంస్కృతిక రంగాల్లో అన్ని రంగాల్లో నైపుణ్యతను పెంపొందించే విధంగా తమ కళాశాల యాజమాన్యం కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం 2023-24 విద్యా సంవత్సరంలో 24 లక్షల ప్యాకేజీ పొందిన 27 మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి, సన్మానించారు. అంతకుముందు ప్రముఖ సింగర్స్ గీతామాధురి, ధనుంజయ్, రఘురామ్ విద్యార్థులను తమ ఆట,పాటలతో ఎంతగానో శ్రీ దత్త ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ వైజయంతి, కళాశాల వైస్ చైర్మన్ విఘ్నేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వర్లు, కన్వీనర్ డాక్టర్ జావిద్, ఏఓ శ్రీనివాస్ వర్మ, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 7): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. మతతత్వ బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, తెలంగాణాలో అత్యధిక ఎంపీ సీట్లు గెలిచి రాహుల్ కు బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, విజయ రమణారెడ్డి, నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార లైసెన్స్ తీసుకోని వారిపై కఠిన చర్యలు తప్పవు

## కమీషనర్ సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 7) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులంతా ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారస్తులు లైసెన్స్ తీసుకోకుండా మున్సిపల్ కార్యాలయ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న పలువురు వ్యాపారులకు హెచ్చరిక నోటీసులు జారీ చేశారు.యంజాలు టాటా మోటార్స్, మన్నెగూడ రాఘవేంద్ర హోటల్, హనుమాన్ ట్రేడర్స్, ఓం స్వరూప్ మార్బుల్స్, శ్రీ లక్ష్మీ ట్రాక్టర్స్, వీరభద్ర స్వామి పేపర్ మిల్, శ్రీకృష్ణ పెట్రోల్ బంక్, వీఎమ్ఆర్ ఫంక్షన్ హాల్, బిఎంఆర్ పార్క్, వేద కన్వెన్షన్, జెఎంఆర్ ఫంక్షన్ హాల్, శివ డిజిటల్ ఫోటో స్టూడియో వంటి పలు వ్యాపార యాజమాన్యులు ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోకుండా చట్టావిరుద్ధంగా వ్యాపారాలు చేస్తున్నారని, మున్సిపల్ హెచ్చరిక జాబితాలో కలవని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ,ఇ.ఇ.హరీష్ , భానుమతి, రోజా, కార్తీక్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్06):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్,17వ వార్డు కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, బీజేవైఎం నాయకులు బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.నిజమైన దేశభక్తి ఉన్న పార్టీ ఒక్క బీజేపీయేనని పేర్కొన్నారు.సామాన్య కార్యకర్త సైతం ప్రధాని పదవి చేపట్టేందుకు తమ పార్టీలో అవకాశముంటుందన్నారు. యువత బిజెపిలో చేరి భరతమాతకు సేవ చేసే అవకాశాన్ని దక్కించుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భరతమాత ముద్దుబిడ్డగా ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నాగార్జున,బోడ హరికృష్ణ,సంతోష్,సుమిత్, శివ, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జన జాతరకు తరలిన శ్రీరామ కాలనీ కాంగ్రెస్ శ్రేణులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్06):తుక్కుగూడలో నిర్వహించిన జన జాతర సభకు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు మసున రవికుమార్ ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీ రామ కాలనీ నుండి భారీ ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సభకు నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు ఉన్నారు.

## చలివేంద్రంను ప్రజలు సద్వినియోగించుకోవాలి : మద్దెల ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07) : ప్రజలు దాహార్తి సమస్యను ఎదుర్కోకుండా చలివేంద్రాలను ఆశ్రయించాలని సీనియర్ నాయకులు మద్దెల ప్రేమ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ప్రశాంత్ నగర్ కాలనీలో విజయ్ పద్మనాభన్ ఆయన స్నేహితులతో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చిన కాలనీవాసులను అభినందించారు. అసలే వేసవి కాలం కావడంతో బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ తరుణంలో ఇంట్లో ఉన్న వారికే తీవ్ర దాహం వేస్తుందని, తప్పనిసరై రోడ్లమీదికి వచ్చే వారు ఇలాంటి చలివేంద్రాల వద్ద దాహం తీర్చుకోవాలన్నారు. ఎప్పుడు శరీరాన్ని డీ హైడ్రేట్‌కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత : కమిషనర్ వాణి రెడ్డి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్06):ఓటు హక్కు ఆయుధమని, ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,జల్ పల్లి ప్రజలందరూ ఓటు హక్కు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎలక్షన్-2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్అనే థీమ్ తో శనివారం ఉదయం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బస్టాండ్ నుండి విజయలక్ష్మి గార్డెన్ వరకు శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా శ్రీరామ కాలనీ ఎస్ బిఐ బ్యాంకు వద్ద అందరిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, వార్డ్ ఆఫీసర్స్, శానిటేషన్ సిబ్బంది,మెప్మా సిబ్బంది,కార్యాలయ సిబ్బంది, నూతన ఓటర్లు పాల్గొన్నారు.